జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 158 | మంగళవారం4 నవంబర్- 2025 | పేజీలు : 4 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435


## ఫ్లెమింగో ఫెస్టివల్‌కు వేళాయె..

## సైబీరియన్ పక్షుల రాకపై పవన్ ట్వీట్



అమరావతి, నవంబర్ 3, (సందేశం టైమ్స్) : పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక మొదలైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సైబీరియన్ పక్షుల రాకపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. పులికాట్ సరస్సుకు సైబీరియన్ పక్షులు వస్తున్నాయని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న సైబీరియన్ పక్షులు, ఫ్లెమింగోలు అందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు మన పులికాట్ పరిసరాల్లో ఉంటాయని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట ఘనంగా వేడుక చేసుకుంటామన్నారు.మూడు రోజుల పండుగకు రాష్ట్రం నలుమూలల నుంచి ఏడు నుంచి ఎనిమిది లక్షల మంది పక్షి ప్రేమికులు హాజరవడం ఫ్లెమింగోలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ముద్దుగా రాజహంస అని పిలుచుకునే ఫ్లెమింగోలు జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు... ఏపీ ఆతిథ్యం నచ్చిందో ఏమో ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయని అన్నారు.ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే



కార్యక్రమంలో భాగంగా ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నామని వెల్లడించారు.

## మాది వికాసం, వారిది వినాశనం..

## ప్రధాని మోదీ

నవంబర్ 3,(సందేశం టైమ్స్) : సహర్సా: 'జంగిల్ రాజ్' శక్తులైన ఆర్జేడీ, కాంగ్రెస్ పట్ల మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బలమైన ఎన్డీయే ప్రభుత్వం ప్రగతి, సాధికారతకు భరోసా ఇస్తుందని చెప్పారు. ఎన్డీయే అంటే వికాసమని, ఆర్జేడీ–కాంగ్రెస్ అంటే వినాశమని వ్యాఖ్యానించారు. తొలిసారి ఓటు వేసే వారు ఎన్డీయేను గెలిపించేలా తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు.బిహార్‌లోని సహర్సాలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడుతూ, ప్రజలకు అందే ఎలాంటి సాయమైనా 'జంగిల్' రాజ్ నేతలు నిలిపేస్తారని, వారికి అభివృద్ధి పట్ల ఎలాంటి ఆలోచన ఉండదని చెప్పారు. నవంబర్ 6న సహర్సా, మధేపురాలో ఓటింగ్ జరుగనుందని, చాలామంది యువకులు, ఆడకూతుళ్లు తొలిసారి ఓటు వేస్తున్నారని అన్నారు. తాను మొదటిసారి ఓటు వేసినప్పుడు ఎలా ఆలోచించాననే విషయాన్ని మోదీ



గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగే వారికే ఓటు వేయాలని తాను అనుకున్నానని, ఆ విషయంలో తాను సక్సెస్ అయ్యానని చెప్పారు. కొత్తగా ఓటు వేసే వారు కూడా రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడేలా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## వీధికుక్కలకు ఆహారం ఇవ్వడంపై

## నిబంధనలు రూపొందిస్తాం



న్యూఢిల్లీ : నవంబర్ 3,(సందేశం టైమ్స్) : ప్రభుత్వ భవనాలు మరియు సంస్థాగత ప్రాంగణాలలో (పాఠశాల, ఆస్పత్రుల ఆవరణల్లో) కుక్కలకు ఆహారం ఇవ్వడాన్ని నియంత్రించడానికి త్వరలో ఆదేశాలు జారీ చేస్తామని సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. ఆ ప్రాంతాల్లో కుక్కలకు ఆహారం ఇచ్చే, ప్రోత్సహించే ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ సంస్థలకు కొన్ని రోజుల్లో తాము ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. వీధి కుక్కల నిర్వహణ కోసం జాతీయ విధానాన్ని రూపొందించడం మరియు జంతువులపై క్రూరత్వ నిరోధక చట్టం, 1960 కింద రూపొందించబడిన జంతు జనన నియంత్రణ (ఎబిసి) నియమాలు,2023 అమలును నిర్ధారించడంపై సుప్రీంకోర్టు స్వీకరించిన సుమోటో కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

## 16 నెలల్లో ఏపీకి

## రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు: నారా లోకేశ్


అమరావతి, నవంబర్ 3, (సందేశం టైమ్స్) : యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు.విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు కేవలం కంపెనీలను ఆహ్వానించడమే కాదని.. అక్కడ ఎకో సిస్టం క్రియేట్ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.



ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నాయని చెప్పారు. ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చునని పేర్కొన్నారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతుందని ఆయన వివరించారు. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని గుర్తు చేశారు. నెల్లూరులో బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు.

## ఆదరణ–3 పథకం అమలుపై

## మంత్రి సవిత కీలక ప్రకటన



అమరావతి, నవంబర్ 3,(సందేశం టైమ్స్) : ఆదరణ–3 పథకం అమలుపై బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత కీలక ప్రకటన చేశారు. విజయవాడలో ఇవాళ(సోమవారం నాడు) ఆమె మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో ఆదరణ–3 పథకం అమలు చేయబోతున్నట్లు వెల్లడించారు. అలానే ఈ పథకానికి రూ. వెయ్యి కోట్లు వెచ్చించబోతున్నట్లు మంత్రి సవిత చెప్పారు. ఆదరణ–3 పథకం అమలుపై బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. నకిలీ మద్యం కేసుపై కూడా మంత్రి సవిత స్పందించారు. ఈ కేసుపై వైసీపీ సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'బాబాయి గొడ్డలిపోటు'పై సీబీఐ దర్యాప్తును వైసీపీ ఎందుకు కోరట్లేదని ఆమె ప్రశ్నించారు.ఆదరణ–3 పథక అమలు చేయాలని ఇప్పటికే కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కులవృత్తిదారులకు అవసరమయ్యే అత్యాధునిక పరికరాలను ఎంపిక చేసుకునేందుకు ఈ పథకం ఉపయోగపడనుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆదరణ–2లో రాష్ట్రస్థాయిలో పరికరాలను ఎంపిక చేసి ఆ తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయితే ఆదరణ–3లో భాగంగా లబ్ధిదారులే తమకు కావాల్సిన పరికరాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించింది. ఆదరణ–2( సమయంలో 90శాతం రాయితీతో పరికరాలను అందజేస్తారు.. మిగిలిన 10శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది. ఆదరణ–3లో కూడా ఇదే విధానం ఉంచనున్నట్లు తెలుస్తోంది.

## పోలీసుల విచారణకు శ్యామల..

## సంధించిన ప్రశ్నలివే



కర్నూలు, నవంబర్ 3,(సందేశం టైమ్స్) : వైసీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల పోలీసుల విచారణ ముగిసింది. కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై దుష్ప్రచారం చేశారంటూ చేసిన వ్యాఖ్యలపై శ్యామలకు పోలీసులు నోటీసులు అందజేశారు. విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ఈక్రమంలో ఈరోజు (సోమవారం) వైసీపీ నేత విచారణకు వచ్చారు. కర్నూలు డీఎస్పీ ఆఫీసులో రెండు గంటల పాటు శ్యామలను డీఎస్పీ బాబు ప్రసాద్ విచారణ జరిపారు. దాదాపు 65 ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. బస్సు ప్రమాదం ఘటనకు సంబంధించి చేసిన వ్యాఖ్యలపై ఆధారాలు చూపాలని డీఎస్పీ కోరినట్లు సమాచారం. విచారణ అనంతరం శ్యామల మీడియాతో మాట్లాడుతూ.. విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని అన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపలేదా?.. బైకర్స్ బెల్టు షాపులో మద్యం తాగలేదా ? అంటూ బస్సు ప్రమాదంపై మరోసారి శ్యామల సంచలన వ్యాఖ్యలు చేశారు.అయితే.. విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు శ్యామల ఉక్కిరిబిక్కిరి అయినట్లు తెలుస్తోంది. 'బస్సు ప్రమాదంపై నాకు ఎలాంటి అవగాహన లేదు. నేను బస్సు ప్రమాదం ఘటనా స్థలానికి వెళ్ల లేదు. వి. కావేరి ట్రావెల్స్ బస్సు యాజమాన్యం, బస్సు డ్రైవర్‌లతో, మద్యం తాగిన బైకర్‌లతో మాట్లాడలేదు.

## జోగి రమేష్ కుటుంబసభ్యులు, అనుచరులపై కేసు నమోదు

విజయవాడ,నవంబర్ 3, (సందేశం టైమ్స్) : మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబసభ్యులు, అనుచరులపై కేసు నమోదు అయ్యింది. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో జోగి అనుచరులు హడావుడి చేసిన విషయం తెలిసిందే. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు ప్రభుత్వాస్పత్రి అద్దాలను ధ్వంసం చేశారు. ఈ క్రమంలో విజయవాడ మాచవరం పోలీస్‌స్టేషన్‌లో జోగి కుటుంబసభ్యులు, అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. జోగి రమేష్ కుటుంబసభ్యులపై ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం కేసు నమోదు అయ్యింది.కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌తో పాటు ఆయన సోదరుడు జోగి రాముకు ఈనెల 13 వరకు కోర్టు రిమాండ్ విధించింది. ఈ క్రమంలో వారిని వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి పోలీసులు తరలించారు.

# కుటుంబానికి భరోసా తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్



సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 3 తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా పథకంలో భాగంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పనూరు గ్రామానికి చెందిన మర్యాగు సురేష్ గారు 01/03/ 2025 నాడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతడు ?10 కుటుంబ భరోసాలో ఉన్నాడు.. అతని కుటుంబానికి ఈరోజు 152 వ భరోసా కు సంబంధించిన 1,60,000/- లను బాధిత కుటుంబానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్ గారు చెక్ వితరణకు విచ్చేసి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి , పుట్టి బాలరాజు పిఆర్ఓ బాలు, ఉపాధ్యక్షులు ఎండి గౌస్, సహాయ కార్యదర్శి నందకుమార్ వట్పల్లి మండల అధ్యక్షులు నాగరాజ్ మరియు నాల్కల్ సంగారెడ్డి చెందిన అధ్యక్షులు కార్యదర్శులు., మరియు పల్పనూరు గ్రామానికి వెళ్లి.., హత్నూర మండల అధ్యక్షులు బంటు శివ గారి ఆధ్వర్యంలో బాధిత బాధితకుటుంబానికి చెక్కును పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండలంలోని ఫోటోగ్రాఫర్లు పెద్ద ఎత్తున పాల్గొని ఆ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రతి ఒక్కరు తెలియజేయడం జరిగింది.

# మండల సమాఖ్య సమావేశాలపై అవగాహన సదస్సు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 3నవంబర్ మండలంలోని అన్ని గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులకు మండల సమాఖ్య సమావేశం నిర్వహణపై అవగాహన సదస్సు రెండు రోజుల పాటు ఐకెపి కార్యాలయంలో జరిగింది. ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో మొదటి రోజు పరిశీలన, రెండవరోజు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్పిలు వరలక్ష్మి, కవిత మాట్లాడుతూ మండల సమాఖ్య సమావేశాలు ఎలా జరపాలి, అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి విధులు, బాధ్యతలు, చేయాల్సిన పనులు, చేయకూడని పనులపై సమగ్రంగా వివరించారు. అదేవిధంగా గ్రామ సంఘాలు పొందిన రుణాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఏపీఎం అనంతయ్య, సంజీవ్‌కుమార్, ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి నియోజకవర్గం . చింత ప్రభాకర్, ఆఫీస్ లో కంప్యూటర్ ఆపరేటర్ గారికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం

**తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ -ఫీజు రీయింబర్స్ మెంట్స్ -స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు.**






సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 3 ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజురీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదు. 2023-2024 - విద్యాసంవత్సరం 2000కోట్లు,2024 -2025 విద్యాసంవత్సరం -2100 కోట్లు ,2025-2026 -విద్యాసంవత్సరం 2200 కోట్లు మొత్తం 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర నుండి విద్యార్థులకు ఇవ్వాలిసిన ఫీజులు, అలాగే గత ప్రభుత్వం హయంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నాయి. మొత్తం 10,400 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటిలో దసరా కంటే ముందు ప్రభుత్వం యాజమాన్యాలు సమ్మె సందర్భంగా చర్చలు జరిపి దసరాకు -300 కోట్లు, దీపావళి -900 కోట్లు నవంబర్ నెలలో -300 మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వాటిలో 300కోట్లు చెల్లించారు. మిగతా బకాయిలు చెల్లించలేదు. ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారు.ప్రభుత్వ కళాశాలలో, హాస్టల్స్ ఫీజులను కూడా వారే చెల్లిస్తున్నారు. ఇంకోప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు కూడా వారి ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్ళాలి. కావున మీరు ప్రభుత్వంతో చర్చించి ఫీజులను విడుదల చేయించేలాగా చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టి అర్జున్ ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు, శ్రీనివాస్ , నర్సింహులు, రాజు, అనిల్,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సందేశం టైమ్స్: నారాయణఖేడ్ ఇంచార్జి నవంబర్ 3 అల్లాదుర్గ్ మండలానికి చెందిన సీ ఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పుల శేషారెడ్డి మాట్లాడుతూ దామోదర్ రాజనర్సింహా సహకారంతో సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరగా మంజూరు అవుతున్నాయని. గత ప్రభుత్వాలు వాళ్ల నాయకులు కార్యకర్తల కు సంబంధించిన వారికి ఇచ్చేవాళ్ళు. కానీ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వము పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి ఎస్సీ సెలు జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ మహేష్ కిసాన్ సెల్ అధ్యక్షులు బెతయ్య తదితరుకు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్




సూర్యాపేట: రాష్ట్ర బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు స్థానిక ఎమ్మార్వో గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఇర్మియా మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బీసీ సబ్ ప్లాన్ కింద కేటాయించిన ?40,000 కోట్లను బీసీల విద్య, ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసం తక్షణం వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సైదా బాబు, బీసీ%-%ఎస్సీ%-%ఎస్టీ జేఏసీ నాయకులు రంజిత్, నరేష్, సాయి, లోకేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


# భక్తి శ్రద్ధ లతో అయ్యప్ప సన్నిధిలో 28వ రోజు కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం



అనంతగిరి, నవంబర్ 3 (సందేశం టైమ్స్):తెలంగాణా శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి అయ్యప్ప సన్నిధిలో జరుగుతున్న దీక్షా ధారణ స్వాములకు ఉద్దేశించిన అన్నదాన సేవా కార్యక్రమం ఈరోజుతో ఇరవై ఎనిమిదో రోజుకు చేరుకుంది. అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమంలో 240 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించారు.ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి మురళీకృష్ణ తెలిపారు , సోమవారం జరిగిన అన్నదానానికి కోదాడకు చెందిన బుడిగం రాజేష్ కుమార్%-%సుజాత దంపతులు తమ కుమార్తెలు దూహిత, హర్షితలతో కలిసి సహకరించారని చెప్పారు. అలాగే శ్రీరంగం నిశాంత్ పుట్టినరోజు సందర్భంగా ఆయన తల్లిదండ్రులు శ్రీరంగం కార్తీక్%-%పద్మజ, సోదరుడు శ్రీరంగం ప్రీతమ్ కూడా సేవనందించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, అర్వపల్లి సత్యనారాయణ, మర్రు సంతోష్, సంగబోయిన అంతయ్య, గరిడేపల్లి ఉపేందర్, పి. నరసింహారావు, ఐ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారా మెడికల్ కోర్సుల ప్రవేశానికి నవంబర్ 27 లోగా దరఖాస్తులు

సూర్యాపేట: 2025-2026 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రైవేట్ పారా మెడికల్ కళాశాలలలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి అర్హత కలిగిన అభ్యర్థులు తేదీ: 27.11.2025 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. పి చంద్ర శేఖర్, %వీ.వా%. గారు తెలియజేశారు. కోర్సుల వివరాలు: ఈ ఏడాది హెల్త్ అసిస్టెంట్ (మగ), ల్యాబ్ టెక్నీషియన్, ఆప్తమాలజీ, అనస్తీషియా, ఇమేజింగ్ టెక్నీషియన్, రేడియోగ్రాఫీ, ఈసీజీ టెక్నీషియన్, స్టెరిలైజేషన్ టెక్నీషియన్, డయాలిసిస్, మరియు ఆప్టోమెట్రిస్ట్ కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తున్నారు. దరఖాస్తు విధానం: అభ్యర్థులు అనే వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. జిల్లాలోని ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా. చంద్ర శేఖర్ కోరారు. దరఖాస్తు గడువు నవంబర్ 27, 2025 వరకు మాత్రమే ఉందని ఆయన స్పష్టం



పత్రికా ప్రచురణ నిమిత్తము

తేది: 03 .11.2025

నవంబర్ 27.11.2025 లోగా పారా మెడికల్ కోర్సుల ప్రవేశానికి దరఖాస్తులు

సూర్యాపేట: 2025-2026 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రైవేట్ పారా మెడికల్ కళాశాలలో డిప్లొమా కోర్సులు హెల్త్ అసిస్టెంట్-(మగ), ల్యాబ్ టెక్నీషియన్, ఆప్తమాలజీ, అనస్తీషియా, ఇమేజింగ్ టెక్నీషియన్, రేడియోగ్రాఫీ, ఈసీజీ టెక్నీషియన్, స్టెరిలైజేషన్ టెక్నీషియన్, డయాలసిస్, ఆప్టోమెట్రిస్ట్ కోర్సులలో ప్రవేశానికి అర్హత కలిగిన అభ్యర్థులు తేది: 27.11.2025 లోగా తమ దరఖాస్తులు క్రింద ఇవ్వబడిన website నందు దరఖాస్తు చేసుకోవలెనని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. పి చంద్ర శేఖర్, M.S. గారు తెలియజేశారు.

Website: www.tspmb.telangana.gov.in

జిల్లాలోని పారా మెడికల్ ఇన్స్టిట్యూట్ ల వివరాలు:

1. లక్ష్మి పారా మెడికల్ ఇన్స్టిట్యూట్, సూర్యాపేట, 2. పద్మావతి పారా మెడికల్ కళాశాల తిరుమలగిరి, 3. పవన్ ఎంపిహెచ్ డబల్యూ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, సూర్యాపేట, 4. సాహితి ఎంపిహెచ్ ఏ (యం) సూర్యాపేట 5. సాయి చంద్ర డిఎంఎల్ టి ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, సూర్యాపేట, 6. సాయి తేజ పారా మెడికల్ ఇన్స్టిట్యూట్, సూర్యాపేట, 7. సాయి వేంకటేశ్వర ఎంపిహెచ్ ఏ (యం) ఇన్స్టిట్యూట్, సూర్యాపేట, 8. సమత పారా మెడికల్ కాలేజ్, సూర్యాపేట, 9. సత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారా మెడికల్ ఇన్స్టిట్యూట్, సూర్యాపేట, 10. శ్రీ వినాయక కాలేజ్, సూర్యాపేట, 11. ట్రినిటి పారా మెడికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, సూర్యాపేట, 12. వికాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎంపిహెచ్ఎ-ఎం, కోదాడ, 13. వినాయక పారా మెడికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, సూర్యాపేట, 14. శ్రీ తిరుమల పారా మెడికల్ కాలేజ్, కోదాడ,15. శ్రీ వాణి ఎంపిహెచ్ఎ (యం) ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, సూర్యాపేట, 16. విజయ కృష్ణ పారా మెడికల్ ఇన్స్టిట్యూట్, చివ్వెంల 17. శ్రీ చందన ఎంపిహెచ్ఎ (యం) ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, సూర్యాపేట, 18. చంద్ర డిఎంఎల్ టి (ఎల్ టి).

డిప్యూటీ డెమో

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం
సూర్యాపేట

చేశారు.

౧ గమనిక: ప్రవేశాలు కల్పించే కళాశాలల్లో సూర్యాపేట, తిరుమలగిరి, కోదాడ, చివ్వెంల ప్రాంతాల్లోని మొత్తం 18 ప్రైవేట్ పారా మెడికల్ ఇనిస్టిట్యూట్‌లు ఉన్నాయి.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఆత్మ కమిటీ ఛైర్మన్ కచూర్ రావు.



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 3నవంబర్ వట్టిపల్లి మండల్ కేరూర్ గ్రామంలో మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశానుసారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండించిన వారి ధాన్యాన్ని ప్రస్తుతం ఏర్పాటు చేసినా కొనుగోలు కేంద్రాలనే విక్రయించి మద్దతు ధర బోనస్ పొందాలని రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాపయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్తీక్ గౌడ్, చిన్న గౌడ్, బుర్ర గళ్ళ ప్రభాకర్, మల్లేశం, గోపాల్, ఏపీఎం చంద్రశేఖర్, సీఏ నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ప్రమాదం..
# అయ్యప్ప స్వాములకి తీవ్రగాయాలు

అంబేడ్కర్ కోనసీమ జిల్లా, నవంబర్ 3(సందేశం టైమ్స్): అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గంటి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో అయ్యప్ప స్వాములతో వెళ్తున్న బొలెరో వ్యాన్ అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకువెళ్లింది. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన 14 మంది అయ్యప్ప స్వాములు వారి కుటుంబ సభ్యులతో అంతర్వేది ఆలయానికి బయలు దేరారు. ఈ సమయంలో ప్రమాదవశాత్తూ బొలెరో వ్యాన్ పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అయ్యప్ప స్వాములకి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం గురించి అంబేడ్కర్ కోనసీమ జిల్లా పోలీసులకు తెలియడంతో వెంటనే ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదానికి గురైన వారిని వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం క్షతగ్రాతులకి ఆస్పత్రిలో వైద్యం




అందిస్తున్నారు. ఈ ఘటనకి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఈతకు వెళ్లిన
# ముగ్గురు స్నేహితులు మృతి

నెల్లూరు :నవంబర్ 3(సందేశం టైమ్స్): సరదా కోసం ఈతకు వెళ్లిన ముగ్గురు స్నేహితులు ప్రాణాలు కోల్పోయిన ఘటన నెల్లూరు జిల్లాలో జరిగింది. వివరాల ప్రకారం.. ఇంటర్ చదువుతున్న ముగ్గురు విద్యార్థులు మధ్యాహ్నం ఇందుకూరు పేట మండలం మైపాడు బీచ్‌కి వెళ్లారు. బీచ్‌లో స్నానం చేస్తూ.. ప్రమాదవశాత్తు అలల్లో చిక్కుకున్నారు. పోలీసులు కాపాడేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది. మృతులను నెల్లూరు జిల్లా



కోటమిట్టకు చెందిన హమయోన్, సమీద్, తాజీమ్‌లుగా గుర్తించారు.

# ఏడాది సర్వీసున్నా పదోన్నతి




అమరావతి, నవంబర్ 3(సందేశం టైమ్స్): రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శుల పదోన్నతులకు సర్వీసు కాలం రెండేళ్ల నుంచి ఏడాదికి మినహాయింపునిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పదేళ్లపాటు పదోన్నతులకు నోచుకోని పంచాయతీ కార్యదర్శులకు ఇప్పుడు ఏడాదిలోనే రెండు పదోన్నతులు పొందే అవకాశం దక్కింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పంచాయతీరాజ్ ఉద్యోగులకు స్వర్ణయుగంగా మారింది. డీఎల్‌డీల నుంచి కిందిస్థాయి పంచాయతీ కార్యదర్శుల వరకు అన్ని కేడర్లకూ పదోన్నతులు కల్పించడం ద్వారా రాష్ట్రంలో సుమారు 10 వేల మందికి పదోన్నతులు లభిస్తున్నాయి. ఇప్పటికే గ్రామ, వార్డ్ సచివాలయ వ్యవస్థ జిల్లా, మండల స్థాయిలో మానిటరింగ్ వ్యవస్థ తీసుకురావడంతో 660 మంది గ్రామ, వార్డ్ సచివాలయ అధికారులను నియమించాల్సి వచ్చింది. పంచాయతీరాజ్‌లోని డిప్యూటీ ఎంపీడీవో కేటగిరీకి చెందిన అధికారులను ఆ స్థానాల్లో నియమించాల్సి రావడంతో పంచాయతీరాజ్‌శాఖలో గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాల్సి వచ్చింది. దీంతో రెండేళ్ల సర్వీసును ఏడాదికి కుదించి.. వారికి ఏడాది నిండినా, పదోన్నతి కల్పించేందుకు సర్వీసు రూల్స్‌ను సవరించారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 474 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి లభించనుంది. గ్రేడ్-1 కార్యదర్శులు 90 మంది, గ్రేడ్-2.. 43 మంది, గ్రేడ్-3.. 131 మంది, గ్రేడ్-4 కార్యదర్శులు 200 మంది, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్లు 10 మందికి ఈ సర్వీసు మినహాయింపు లభించనుంది.

# ఉచిత ఇంటర్ విద్యకు
# మోడరన్ గేట్ వే



నవంబర్ 3(సందేశం టైమ్స్):రామచంద్రపురం ప్రతిభావంతులైన పదవతరగతి విద్యార్థులను దత్తత తీసుకుని వారికి ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత ఇంటర్ విద్య అందించేందుకు మోడరన్ కళాశాల ఏర్పాటుచేసిన 'మోడరన్ గేట్ వే 2026-27 కరపత్రాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మట్టిలో మాణిక్యాల వంటి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు ప్రయత్నం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్‌తో కూడిన ఉచిత ఇంటర్ విద్య అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు మాట్లాడుతూ పేదరికం చదువుకు ఆటంకం కారాదనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్‌తో కూడిన ఉచిత ఇంటర్ విద్య అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ వైస్ ప్రిన్సిపల్ పి.ఎన్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయాలి

అమరావతి, నవంబర్ 3(సందేశం టైమ్స్): పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏపీ ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్యాల సంఘం డిమాండ్ చేసింది. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.రమణాజీ, జి.రాజ్‌కుమార్ చౌదరి ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. 2023-24, 2024-25 విద్యా సంవత్సరాల్లో ఆరు విడతలు, ప్రస్తుత విద్యా సంవత్సరంలో రెండు విడతలు, మొత్తంగా ఎనిమిది విడతల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే సమయానుకూలంగా ఫీజులు విడుదల చేయాలని, అప్పుడే విద్యా సంస్థలు నైపుణ్యంతో విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేస్తాయని పేర్కొన్నారు. ఫీజుల విడుదలకు క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.



# విద్యార్థులను క్షేమంగా ఉంచి..
# తాను తనువు చాలించి..



## స్కూల్ బస్సు నడుపుతుండగా గుండెపోటు
## రోడ్డు పక్కన ఆపి సీట్లోనే కుప్పకూలిన డ్రైవర్

ఇంకొల్లు,నవంబర్ 3(సందేశం టైమ్స్): హఠాత్తుగా ముంచుకొచ్చిన గుండెనొప్పితో అప్రమత్తమైన ఆ డ్రైవర్ విద్యార్థులను క్షేమంగా ఉంచి, తాను ప్రాణాలు ఒదిలాడు. బాపట్ల జిల్లా ఇంకొల్లులోని శివబ్రహ్మకాలనీకి చెందిన శెట్టిపల్లి నాగరాజు (67) కొంతకాలంగా పూసపాడు అడ్డరోడ్డులో ఉన్న ఓ ప్రైవేటు స్కూల్ బస్సుకు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. శనివారం సాయంత్రం స్కూల్ ముగిసిన అనంతరం బస్సులో సుమారు 40 మంది విద్యార్థులను ఎక్కించుకొని బయల్దేరారు. దగ్గుబాడు-నాయుడువారిపాలెం మధ్యకు రాగానే ఛాతీనొప్పి రావడంతో బస్సును రోడ్డు పక్కన నిలిపారు. అనంతరం సీట్లోనే నాగరాజు కుప్పకూలారు. ఇంకొల్లులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

# ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యం



విజయవాడ, నవంబర్ 3(సందేశం టైమ్స్): ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు హెల్త్‌కార్డులపై మెరుగైన వైద్యసేవలు అందేలా కృషి చేయడమే లక్ష్యమని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ స్పష్టం చేశారు. విజయవాడలోని ఎన్జీజీవో హోమ్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో 26 జిల్లాల నాయకుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు నగదు రహిత వైద్యసేవలు అందించడానికి ఆస్పత్రులు నిరాకరిస్తున్నాయని, మెడికల్ రీయంబర్స్‌మెంట్ కోసం ఉద్యోగులు పెట్టుకున్న బిల్లులు ఏళ్ల తరబడి స్క్రూటినీలోనే మగ్గుతున్నాయని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హెల్త్‌కార్డులపై దృష్టి సారించారని, ఒక కమిటీని ఏర్పాటుచేసి 60 రోజుల్లోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామనడం శుభపరిణామన్నారు. ఉద్యోగులకు వైద్యసేవల్లో సమస్యలు సరిచేస్తూ, వీలు కుదిరితే ఇన్సూరెన్స్ కింద హెల్త్‌కార్డు సేవలను తేవాలనే లక్ష్యంతో ఏపీ ఎన్జీజీవో సంఘం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కమిటీని నియమించి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగ సంఘాలను పిలిపించి, వారి సమస్యలు విని, డీఏ విడుదల, మహిళా ఉద్యోగులకు చైల్డ్‌కేర్ లీవ్, ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం వంటి అంశాల్లో తీసుకున్న నిర్ణయాలు సంతోషకరమని విద్యాసాగర్ పేర్కొన్నారు. ఏపీఎన్జీవో 75 సంవత్సరాల వేడుకలను నిర్వహించాలని రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రసంఘ కోశాధికారిగా భారతీప్రసాద్‌ను కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

# పంట నష్టంపై సర్వే

నరసాపురం నవంబర్ 3(సందేశం టైమ్స్): మండలంలోని కొప్పరు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యాన సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పొలాల బాట పట్టారు. కొప్పర్రు సొసైటీ ఛైర్మన్ అందే నరేన్ ఆదేశాల మేరకు జరిగిన నష్టాన్ని స్వయంగా చూసి సర్వే చేయాలని ఆదేశించడంతో సిబ్బంది కొప్పర్రు సొసైటీ పరిధిలోని వరి పంట పొలాల్లోకి వెళ్లి జరిగిన నష్టాన్ని రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఎంత నష్టం జరిగింది, వరి పంటలు ఏమేరకు నష్టపోయాయి అనే దానిపై స్వయంగా పరిశీలించి నివేదికను తయారుచేశారు. దీన్ని జిల్లా అధికారులకు పంపిస్తామని అధ్యక్షులు అందే నరేన్ విలేకరులకు తెలియజేశారు. ఎవరైనా రైతులు మిగిలిన పక్షంలో సహకార సంఘం వద్దకు



వచ్చి సర్వే చేయించుకోవాలన్నారు. ఈ సర్వేలో సొసైటీ కార్యదర్శి దొడ్డా లక్ష్మణ రావు, సొసైటీ సిబ్బంది ప్రసాద్ పాల్గొన్నారు.

# కొడుకై నిలిచిన కోడలు

ముమ్మిడివరం,ననవంబర్ 3(సందేశం టైమ్స్):భర్త, కుమారుడు దూరమైన ఆమెకు ఇన్నాళ్లూ కోడలే సర్వస్వం అయింది... బాగోగులు చూసింది. చివరకు ఆమె చనిపోగా...మగదిక్కు లేకపోవడంతో ఆ కోడలే తలకొరివిపెట్టి అంతిమసంస్కారాలు నిర్వహిం చింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లికి చెందిన పాపిరెడ్డి ఆదిలక్ష్మి భర్త మరణించాడు. ఆమె కుమారుడు మూడేళ్ల క్రితం మృతి చెందాడు. దీంతో కోడలు శ్రీదేవి, నాలుగేళ్ల మనవడు, ఏడేళ్ల మనవరాలితో కలిసి ఆదిలక్ష్మి ఉంటోంది. కాగా,



ఆదిలక్ష్మి అకస్మాత్తుగా మృతి చెందగా, ఎవరూ లేకపోవడంతో శ్రీదేవే అత్త చితికి నిప్పు పెట్టింది. ఈ సంఘటన స్థానికుల హృదయాలను కదిలించింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006